# ప్రతీ కుటుంబ సంతోషమే లక్ష్యం


మహిళకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి

**శృంగవరపుకోట:** రాష్ట్రంలో ప్రతీ కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని ఆలుగుబిల్లి సచివాలయం పరిధి కొత్తచామలాపల్లిలో శనివారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించడంతో పాటు ప్రజల యోగక్షేమాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి సందేశంతో కూడిన లేఖను వారికి అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. విద్యారంగం అభివృద్ధికి సీఎం జగన్ వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో వసతులు మెరుగుపరిచి కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. జగనన్న అమ్మఒడి, గోరుముద్ద, విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా కానుక, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు పేదింటి బిడ్డల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నాయని చెప్పారు. దళారులు, పైరవీలు, లంచాలకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని, సంక్షేమ పాలన కొనసాగాలంటే ప్రజలంతా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. పేద ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని కూల్చేందుకు నక్కలు ఊళలు వేసుకుంటూ ఊళ్ల మీదికి వస్తున్నాయని, నమ్మి మోసపోయి మళ్లీ నారా నరకాసురుడి పాలన తెచ్చి నెత్తిన వేసుకోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జుత్తాడ సూర్యారావు, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, జేసీఎస్ ఇన్‌చార్జి వి.సతీష్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ డి.పార్వతి, నాయకులు షేక్ రహమాన్, సీహెచ్.ఏ.నరసింహశర్మ, మోడి కాశీవిశ్వనాథం, జి.పైడితల్లి, అవతారం, గనివాడ శాంత తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి

**జామి:** భీమసింగి సుగర్‌ఫ్యాక్టరీ వద్ద ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో శనివారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

### బీమా తక్షణ సహాయం అందజేత


మృతురాలి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న సర్పంచ్ నరసింహమూర్తి

**గుర్ల:** మండలంలోని జమ్ము గ్రామానికి చెందిన టొంపల నారాయణమ్మ శనివారం మృతి చెందారు. ఆమె కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా తక్షణ సాయం కింద సర్పంచ్ గొర్లె నరసింహమూర్తి రూ.10 వేలు అందజేశారు. మిగిలిన నగదును నామినీ ఖాతాలో జమ చేస్తామని పంచాయతీ కార్యదర్శి దివాకర్ తెలిపారు.

### 'గడప గడపకు' నిధులతో అభివృద్ధి పనులు


సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్, తదితరులు

**గజపతినగరం:** ఎం.వెంకటాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల 'గడపగడపకు మన ప్రభుత్వం' నిధులతో సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మిస్తున్నట్లు సర్పంచ్ నరవ కొండమ్మ తెలిపారు. సంబంధిత పనులకు వైస్ సర్పంచ్ కర్రి రాము నాయుడు, స్థానిక పెద్దలతో కలిసి శనివారం భూమిపూజ చేశారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్యను స్థానికులు సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. సచివాలయానికి ప్రభుత్వం మంజూరు చేసిన 'గడపగడపకు మన ప్రభుత్వం' నిధులు రూ.20 లక్షల నుంచి రూ.10 లక్షలు సీసీ రోడ్లు, కల్వర్ట్ నిర్మాణానికి కేటాయించారు.

### నియామకపత్రాల అందజేత


వలంటీర్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు

**బొండపల్లి:** మండలంలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ పోస్టులను అధికారులు భర్తీ చేశారు. ఎంపికైన వారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లా చలంనాయుడు శనివారం నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వలంటీర్లు తమకు కేటాయించిన 50 ఇళ్లకు పథకాలు అందేలా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ముద్దూరు సర్పంచ్ పైడిపునాయుడు పాల్గొన్నారు.

### ఎడ్ సెట్‌లో స్టేట్ ఫస్ట్


సాగర్

**గజపతినగరం:** ఏపీ ఎడ్ సెట్‌ఫలితాల్లో మండల కేంద్రంలోని కుమ్మర వీధికి చెందిన యవర్న సాగర్ మ్యాథ్ మెటిక్స్ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించాడు. 150 మార్కులకు 114 మార్కులతో టాపర్‌గా నిలిచారు. సాగర్ కు, ఆయన తల్లిదండ్రులు చంద్రరావు, పార్వతమ్మ, ఆయనకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చిన పి.శ్రీనివాసరావుకు స్థానికులు అభినందనలు తెలిపారు.

### ఆడదూడల ఉత్పత్తి పెంచేందుకు చర్యలు

**జామి:** లింగ నిర్ధారిత వీర్యనాళికల ఇంజెక్షన్‌ల (సెక్స్ సార్టెడ్ సెమిన్) ద్వారా ఆడ దూడల ఉత్పత్తిని పెంచేందుకు పశుసంవర్ధక శాఖ చర్యలు చేపడుతోందని పశుగణాభివృద్ధి జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారి దామోదరరావు తెలిపారు. స్థానిక పశువైద్యకేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. లింగ నిర్ధారిత వీర్యనాళికల ఇంజెక్షన్‌ల ద్వారా పాడిపరిశ్రమ అభివృద్ధి, తదితర అంశాలపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పాడిరైతులకు మినరల్ మిక్చర్ అందజేశారు. జామి పశువైద్యాధికారి అప్పలనాయుడు,డీఎల్‌డీఏ కార్యాలయ పశువైద్యాధికారి జగదీష్, ఏఎహెచ్‌ఎస్, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

# ఎస్టీ వసతిగృహం సందర్శన


విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ మెంబర్ రామలక్ష్మి

**శృంగవరపుకోట:** స్థానిక ఎస్టీ కళాశాల బాలికల వసతి గృహం విద్యార్థినులు శుక్రవారం ధర్నా చేయడంపై స్టేట్ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి స్పందించారు. శనివారం రాత్రి స్థానిక పుణ్యగిరి రోడ్డులో ఉన్న ఎస్టీ బాలికల వసతి గృహాన్ని ఆమె సందర్శించారు. హాస్టల్ వార్డెన్ కుసుమ, విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వసతి గృహానికి ప్రహరీ, గేటు లేవని, బాత్‌రూమ్‌లు చాలడం లేదని, వసతి సరిపోవడం లేదని విద్యార్థినులు ఆమెకు వివరించారు. అనంతరం ఆమె విద్యార్థినులతో మాట్లాడుతూ ఎవరో పిలిచారని, వార్డెన్‌కు కూడా చెప్పకుండా రోడ్లమీదికి వెళ్లి ధర్నాలు చేయడం సరికాదని, సమస్యను సరైన మార్గంలో పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలని చెప్పారు. ఇంత మంది వార్డెన్‌కి చెప్పకుండా బయటకు వెళ్లినప్పుడు ఎవరికైనా ఏదైనా ప్రమాదం జరిగితే మీతల్లిదండ్రులకు ఎవరు జవాబిస్తారో ఆలోచించుకోవాలన్నారు. సమస్యలను ఎస్టీ కమిషన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. 'సాక్షి'తో ఆమె మాట్లాడుతూ సమస్యలను ఎస్టీ కమిషన్ చైర్మన్ కె.రవిబాబు, స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసరావు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. మరుగుదొడ్లతో కొన్నింటికి స్వల్ప మరమ్మతులు చేయాల్సి ఉందని, వాటిని సరి చేయించాలని జిల్లా ఎస్టీ సంక్షేమాధికారికి చెబుతామన్నారు. అనంతరం భోజనాలను పరిశీలించి విద్యార్థినులకు వడ్డించారు.

# అధికారుల సమన్వయంతో అభివృద్ధి


మాట్లాడుతున్న డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్

**చీపురుపల్లి:** మండల, గ్రామస్థాయి అధికారుల సమన్వయంతోనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి కె.రాజ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాలకు సంబంధించిన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని, అలాగే ఇళ్ల నిర్మాణాలు జోరందుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఒక్కో సచివాలయానికి కేటాయిస్తున్న రూ.20 లక్షలతో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు.

# గడప దాటాల్సిన పనిలేకుండా..

- ప్రజల ఇంటివద్దకే ప్రభుత్వ సేవలు
- 'జగనన్న సురక్ష'లో ప్రజాప్రతినిధులు, అధికారులు

జగనన్న సురక్ష క్యాంపులు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ప్రజలు గడప దాటి బయటికి రావాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ సేవలు ఉచితంగా ఇంటి వద్దకే అందుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. శృంగవరపుకోట మండలం పెదఖండేపల్లి, ముషిడిపల్లి, కొత్తవలస మండలంలోని తుమ్మికాపల్లి,దేవాడ, లక్కవరపుకోట మండలంలోని కిత్తన్నపేట, ఎల్.కోట, గంట్యాడ మండలం లక్కిడాం, గజపతినగరం మండలంలోని పురిటిపెంట సచివాలయం-2, గజపతినగరం సచివాలయం-2, దత్తిరాజేరు మండలం పోరలి, చీపురుపల్లి మండలం కర్లాం, నిమ్మలవలస గ్రామాల్లో జగనన్న సురక్ష క్యాంపులు శనివారం నిర్వహించారు. ప్రజలకు 11 రకాల ధ్రువపత్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉచితంగా అందించారు.

– శృంగవరపుకోట/ కొత్తవలస/లక్కవరపుకోట/ గంట్యాడ/గజపతినగరం/ దత్తిరాజేరు/ చీపురుపల్లి రూరల్


శృంగవరపుకోట: ముషిడిపల్లిలో ప్రజలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు


చీపురుపల్లి రూరల్: కర్లాంలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, తదితరులు


దత్తిరాజేరు: పోరలిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, అధికారులు


గజపతినగరం: పురిటిపెంట-2 సచివాలయంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న తహసీల్దార్ అరుణకుమారి, ప్రజాప్రతినిధులు


శృంగవరపుకోట: పెదఖండేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


గంట్యాడ: లక్కిడాంలో ధ్రువపత్రం అందజేస్తున్న ఎంపీపీ హైమావతి


కొత్తవలస: తుమ్మికాపల్లిలో ధ్రువపత్రాలుఅందజేస్తున్న కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు


గజపతినగరం: గజపతినగరం సచివాలయం-2లో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్పీటీసీ తవుడు, అధికారులు


చీపురుపల్లి రూరల్: నిమ్మలవలసలో ధ్రువపత్రాల పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ శిరీష, నాయకులు


లక్కవరపుకోట: ఎల్.కోటలో మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, అధికారులు

### కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు

**చీపురుపల్లి:** అర్హులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ పి.రామారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగా రేషన్ కార్డు కావాలనుకునే వారితో పాటు ఇప్పటికే రేషన్‌కార్డు ఉండి అందులో సభ్యుల విభజన కోసం అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. అర్హులు జూలై 30లోగా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### ఎస్.కోట సీఐగా బాలసూర్యారావు



**శృంగవరపుకోట:** నియోజకవర్గ కేంద్రం శృంగవరపుకోటకు కొత్త సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కొత్తవలస నుంచి ఎస్. బాలసూర్యారావు బదిలీపై వచ్చారు. ఇదివరకు ఇక్కడ సీఐగా పని చేసిన సింహాద్రినాయుడు విశాఖపట్నం బదిలీ అయ్యారు. సీఐగా బాలసూర్యారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు.

**కొత్తవలస సీఐగా చంద్రశేఖర్**



**కొత్తవలస:** కొత్తవలస సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వి. చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన సీఐ ఎస్.బాలసూర్యారావు ఎస్.కోట సర్కిల్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విశాఖపట్నం రేంజ్ వీఆర్ నుంచి చంద్రశేఖర్ ఇక్కడికి వచ్చారు. ఎస్ఐలు హేమంత్‌కుమార్, బి.దేవి, పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

### రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

**దత్తిరాజేరు:** మండలంలోని కోమటిపల్లి రైల్వే స్టేషన్‌లో పోలీసులు శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేశారు. రాయఘడ నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైళ్ల నుంచి దిగిన ప్రయాణికుల బ్యాగులను గజపతినగరం సీఐ ఎల్.అప్పలనాయుడు, పెదమానాపురం, ఎస్.భూర్జవలస ఎస్ఐలు శిరీష, జి.రాజేష్ తనిఖీ చేశారు. పెదమానాపురం ఎస్ఐ మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం నుంచి కొంత మంది రైలులో గంజాయి తీసుకొని వస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు చేపట్టామని చెప్పారు.

# పచ్చిరొట్ట సాగుతో భూసారం


పచ్చిరొట్ట సాగును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి కె.టి.రామారావు

**చీపురుపల్లి రూరల్:** పచ్చిరొట్ట సాగుతో భూసారం పెరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కె.టి.రామారావు అన్నారు. మండలంలోని రావివలస గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. ముందుగా రైతు భరోసా కేంద్రంలో తనిఖీలు చేశారు. ఎరువులు, విత్తనాల పంపిణీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో రైతులు సాగుచేస్తున్న పచ్చిరొట్టక్షేత్రాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నాలని, ఇలా చేయడం వల్ల భూమికి కావాల్సిన పోషకాలు అందుతాయని చెప్పారు. పచ్చిరొట్ట సాగు చేసిన పొలాల్లో వేసే ప్రధాన పంటకు ఎరువులు వేయాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఏఓ సీహెచ్ రఘునాథ్, పీఏసీఎస్ అధ్యక్షుడు పనస అప్పారావు, కొమ్ము చిరంజీవి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

**వేపాడ:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ఆరోగ్యజాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారులకు మండల ప్రత్యేక అధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల పరిధిలో అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై, పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టిసారించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేసేలా లబ్ధిదారులను చైతన్యపరచాలని గృహనిర్మాణ శాఖ సిబ్బందిని కోరారు. ఖరీఫ్‌కు సంబంధించి అవసరమైన ఎరువుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని వ్యవసాయశాఖ అధికారులు, భూరీసర్వే వివరాలను తహసీల్దార్ ప్రసన్నకుమార్ వివరించారు. సచివాలయాలు, రైతు భరోసా, వెల్‌నెస్ కేంద్రాల భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ప్రత్యేక అధికారి ఆదేశించారు.

## శరవేగంగా...

- రూ.17 కోట్లతో 100 పడకల ఆస్పత్రి భవనాల నిర్మాణం



తుదిదశకు చేరుకుంటున్న ఆస్పత్రి భవనాల నిర్మాణం

**గజపతినగరం:** నియోజకవర్గ కేంద్రం గజపతినగరంలో సామాజిక ఆస్పత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) నూతన భవనాల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. గతంలో 30 పడకలతో సేవలందించిన ఈ ఆస్పత్రిని వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 పడకల స్థాయికి ప్రభుత్వం పెంచింది. ఆస్పత్రిలో నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.17 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో రెండు బ్లాకులను నాలుగు అంతస్తులతో నిర్మిస్తున్నారు. అలాగే పాతఆస్పత్రి భవనంపైనా మరో అంతస్తు నిర్మిస్తున్నా రు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా సేవలందించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించనున్నారు. ప్రస్తుతం భవనాల నిర్మాణం శ్లాబ్ దశ పూర్తయింది. మరో నాలుగు నెలల్లో శతశాతం పనులను పూర్తి చేస్తామని ఏపీఎంఎస్ డీఈఈ కె.నరేంద్రరెడ్డి తెలిపారు.

# ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి


బొండపల్లి: బొండపల్లి జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు


వేపాడ: వేపాడ సచివాలయంలో గృహ లబ్ధిదారులతో సమావేశమైన ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

**బొండపల్లి:** జగనన్న లేఅవుట్లలో గృహనిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ వై.వి. రాజేంద్రప్రసాద్ లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్‌డేను పురస్కరించుకుని స్థానిక జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను శనివారం పరిశీలించారు. లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు అవసరమై న సహాయ, సహకారాలను ప్రభుత్వం అందిస్తోందని, పనులనువేగవతంతం చేయాలని చెప్పారు. హౌసింగ్ ఏఈఈ బి.వి.రమణరాజు, ఏపీఓ కృష్ణవేణి, ఉపసర్పంచ్ కోళ్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**వెలుగు ద్వారా రుణాలు**

**వేపాడ:** గృహనిర్మాణాలకు అవసరమైతే లబ్ధిదారులకు వెలుగు ద్వారా రుణాలు మంజూరు చేయిస్తామని మండల ప్రత్యేక అధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ తెలిపారు. హౌసింగ్‌డేలో భాగంగా వేపాడ సచివాలయం పరిధి గృహలబ్ధిదారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సచివాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక, రాయితీపై సిమెంట్ అందిస్తోందని, నిర్మాణాల దశ ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తోందని చెప్పారు. వర్షాలు ప్రారంభమైతే నిర్మాణ పనుల్లో ఆలస్యం అవుతుందని, పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులను కోరారు. తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కె.పట్నాయక్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ ఖుర్షిద్ ఆలీ, వార్డుమెంబర్ వెంకటరమణ పాల్గొన్నారు.

### చిరుధాన్యాలతో ఆరోగ్యం


చిరుధాన్యాల ఉత్పత్తులతో వంటకాలు చేస్తున్న మహిళలు

**లక్కవరపుకోట:** మండలంలోని పెదిరెడ్లపాలెం గ్రామంలో సబల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో తయారు చేసే వంటకాలపై మహిళలకు శనివారం అవగాహన కల్పించారు. గ్రామీణ మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం విజయనగరం వారి సహకారంతో ఈ కార్యక్ర మం నిర్వహించారు. సబల సంస్థ కార్యదర్శి సరస్వతి మాట్లాడుతూ చిరుధాన్యాల తో తయారు చేసిన ఆహార పదార్థాలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. చిరుధాన్యాల ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల చిన్నారుల్లో ఎముకల దృఢత్వం పెరుగుతుందన్నారు. సర్పంచ్ రావాడ నీల కంఠం మాట్లాడుతూ తమగ్రామంలో సుమారు పదేళ్లుగా చిరుధాన్యాలను సాగుచేస్తున్నామని, వీటిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటున్నామని చెప్పారు. అనంతరం చిరుధాన్యాలతో తయారు చేసిన వంటల ప్రదర్శన నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ జి.ఉషారాణి, నెహ్రూ యువకేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

### 21 నుంచి ఓటరు జాబితాపై సర్వే


మాట్లాడుతున్న ఆర్డీఓ అప్పారావు

**గుర్ల:** ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఈనెల 21 నుంచి ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేయాలని బీఎల్‌ఓలకు చీపురుపల్లి ఆర్డీఓ అప్పారావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓలు, రెవెన్యూ అధికారులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని సూచించారు. జాబితాలో కుటుంబ సభ్యులంతా ఒకే వరుసలో, ఒకే పోలింగ్ బూత్‌లో ఉండే విధంగా జాబితా సిద్ధం చేయాలని, మార్పులు, చేర్పులు వంటివి చేపట్టాలని ఆదేశించారు. తహసీల్దార్ సూర్యనారాయణ, ఎన్నికల డీటీ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### అనధికార లేఅవుట్‌లపై సర్వే

**కొత్తవలస:** కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలో అనధికార లేఅవుట్‌లపై మేజర్ పంచాయతీ ఈఓ కన్నబాబు ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం సర్వే నిర్వహించారు. చీపురువలస గ్రామ సమీపంలో సర్వే నంబర్ 57-పిలో 10.36 ఎకరాల్లో ఏర్పాటు చేసిన దాత్రీవనం లేఅవుట్‌కు ఎలాంటి అనుమతులు లేవని గుర్తించారు. ఆ లేఅవుట్ ప్రధాన గేటు, లేఅవుట్ మధ్యలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. లేఅవుట్‌కు ఉడా అనుమతులు లేవని, ప్లాట్లు కొని మోసపోవద్దని, ఎలాంటి నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు ఇవ్వదని హెచ్చరిక బోర్డులో పేర్కొన్నారు.